విజయం
- అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 08
సోమవారం / మే 22 / 2023

# నాడు వైఎస్.. నేడు భట్టి.. ఓ సంఘటన..?





- ఇద్దరికి అదే రోజు ఈ సంఘటన
- అసలేం జరిగింది..?

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
నాడు వైఎస్ఆర్..నేడు భట్టి విక్రమార్క.. ఇద్దరు కాంగ్రెస్ పార్టీ కరుడుగట్టిన నేతలు.. పార్టీ మారేవారు అసలే కాదు.. అందుకే వారికి పార్టీలో అంత గుర్తింపు.. అయితే ఇది యాధృచ్ఛికమే.. దేవుడు కల్పించిన జాతకమో తెలియదు కానీ.. ఆ ఇద్దరు నేతలకు ఒకే తేది..ఒకే రోజున ఓ సంఘటన జరిగింది.. ఆ సంఘటన సంచలనంగా మారింది.. ఇంతకు ఆ సంఘటన ఏంటీ..? ఎందుకు ఒకే తేదినా వారిద్దరికి ఇలా జరిగింది.. అసలు విషయం తెలుసుకోవాలని ఉందా..? అయితే ఈ వార్తను పూర్తిగా చదవండి: స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 2003 ఏప్రిల్ 9న పాదయాత్ర ప్రారంభించారు. సుమారు 68 రోజుల తరువాత పాదయాత్రను ముగించారు. 2లో..

# సీసీ రోడ్లను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

## రూ.57లక్షలతో సీసీ రోడ్లు మంజూరు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో సుడా నిధులు రూ.57 లక్షలతో నిర్మించిన సి.సి. రోడ్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో ప్రతి డివిజన్‌లో నాణ్యమైన రోడ్లను నిర్మించడం జరుగుతుందని, 5వ డివిజన్ బాలాజి నగర్‌లో రూ.20 లక్షలు, 6వ డివిజన్ ఖానాపురం హవేలీలో రూ.37 లక్షలతో విడిఎఫ్ టెక్నాలిజీతో సి.సి రోడ్లను నిర్మించి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. 2లో..




# జర్నలిస్టులకు ఇచ్చిన మాట నెలబెట్టుకున్నా..

- ఆశించి కాదు ఆలోచనతో చేశా.
- జర్నలిస్టు కుటుంబాల్లో వెలుగులు నింపాలనుకున్నా జర్నలిస్టు కాలనీకి రెండు కోట్ల నిధుల కేటాయింపు
- అందరికి సహాయం చేస్తాం.. అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
- టియుడబ్ల్యూజె (ఐజెయు) అభినందన సభలో మంత్రి అజయ్
- మంత్రికి ఘన స్వాగతం పలికిన జర్నలిస్టులు, భారీ ర్యాలీ

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్):
సీఎం కేసీఆర్ ఖమ్మం పర్యటనలో భాగంగా జర్నలిస్టులకు ఇచ్చిన మాటను నెలబెట్టుకున్నామని, ఏదో ఆశించి జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కృషి చేయలేదని వారి కండ్లలో ఆనందం చూడాలని, 2లో..

# మెగా జాబ్ మేళాతో నిరుద్యోగులకు చక్కని అవకాశం

జాబ్ మేళాను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
హాజరైన కలెక్టర్, సీపీ, ఎమ్మెల్యేలు
8200 పోస్టులకు గాను 15వేలమంది దరఖాస్తులు

ఖమ్మం, మే 21 (విజయం న్యూస్):
నగరంలో పోలీసు శాఖ చోరవతో 150 కంపెనీల భాగస్వామ్యంతో 8200 అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించే మెగా జాబ్ మెళాను ఎస్.బి.ఐ.టి కళాశాలలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, నగరపోలీసు కమీషనర్ విష్ణు యస్. వారియర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాబ్‌మెళాలో పలు కంపెనీలలో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు మంత్రి




నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెగా జాబ్ మోళాను ఏర్పాటు చేయడం పట్ల మంత్రి నగర పోలీసు కమీషనర్‌ను అభినందించారు. ఆయా కంపెనీలలో వివిధ హొదాల్లో ఉన్న 8200 ఉద్యోగాలకు గాను 15వేల మంది నిరుద్యోగులు నమోదు చేసుకున్నారని, వారిలో అర్హత మేరకు ఆయా కంపెనీలు వారు నియమించుకోవడం జరిగిందన్నారు. 2లో..

# నాడు వైఎస్.. నేడు భట్టి..ఓ సంఘటన..?

నాడు తెలుగుదేశం పార్టీ 10ఏళ్ల పాటు పాలించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై వైఎస్ రాజశేఖర్ రెడ్డి పదును పెడుతూ ప్రజల్లోకి వెళ్లారు.. అప్పుడు ఆయన సీఎల్పీ నేతగా ఉన్నారు. గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని ముందుకు సాగారు.. ఎండ, వానను సైతం లెక్కచేయలేదు.. ఎంతో నిబద్దతతో పాదయాత్ర చేశారు. నాడు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దీంతో ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.. వైఎస్ఆర్ సీఎం అయ్యారు. అధికారం చేపట్టిన తొలి నిమిషాల నుంచి పదవిలోనే మరణించిన ఆఖరి క్షణాల వరకు ఆయన సాగించిన పాలనా పద్ధతులు, రాష్ట్ర ముఖ చిత్రాన్నే మార్చేసిన పరిస్థితి... ఇవన్నీ తెలుగునాట మరుపునకు రాని ఓ చరిత్ర! ప్రజాస్వామ్య పాలనకు ఓ సువర్ణాధ్యాయం. ఇతర పాలకులంతా లంకె కుదరటం కష్టమనుకునే అభివృద్ధి%--%సంక్షేమం జోడు గుర్రాల స్వారీ సాగిన స్వర్ణయుగమది! రాష్ట్రమేదైనా.. తదుపరి పాలకులకు వైఎస్ పరిపాలనే ఓ 'బెంచ్‌మార్క్' అన్న భావన స్థిరపడింది. అదే తరహాలో నేడు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర వైఎస్ఆర్ పాదయాత్రను తలపిస్తోంది.. నాడు తెలుగుదేశం పార్టీ పదేళ్ల పాటు అధికారంలో ఉండగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుండగా వైఎస్ఆర్ పాదయాత్ర చేయగా, నేడు బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాటు ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుండగా, ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర చేపట్టారు. వైఎస్ఆర్ తరహాలోనే గ్రామాల్లోనే టెంట్లో ఉంటూ చెట్లకిందనే పండుకుంటూ, పండ్ల పుల్లలు వేస్తూ వైఎస్ఆర్ పాదయాత్రను మైమరిచే విధంగా భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్నారు. అయితే అది యాధృచ్చికమే ఏమో కానీ.. ఓ సంఘటన జరిగింది.. అదేంటంటే..?

## ఒక్కటే తేది..? ఓ సంఘటన

వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏప్రిల్ 9, 2003లో పాదయాత్ర చేపట్టారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మార్చి 16, 2023న ప్రారంభించారు. అంటే సుమారు 20ఏళ్ల తరువాత ఈ పాదయాత్ర ప్రారంభమైంది.. అయితే నాడు వైఎస్ఆర్ పాదయాత్ర చేస్తుండగా మే 18, 2003న ఎండతీవ్రతకు వడదెబ్బకు గురైయ్యారు. నేడు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మే 18, 2023న వడదెబ్బకు గురైయ్యి చికిత్స పొందుతున్నారు. ఇది యాధృచ్చికమే..అనుకోకుండా జరిగిందో..? దేవుడు అలా క ల్పించాడోమో కానీ ఇద్దరు సీఎల్పీ నేతలు పాదయాత్ర చేస్తుండగా ఒకే తేదిన ఎండతీవ్రతకు వడదెబ్బకు గురికావడం గమనర్హం. అయితే తీవ్ర ఎండలు దృష్ట్యా మల్లు భట్టి విక్రమార్క అస్వస్థతకు గురి కావడంతో డాక్టర్లు సలహా మేరకు భట్టి విక్రమార్క పాదయాత్ర స్వల్ప విరామం ఇచ్చారు. ఆయన త్వరగా కోలుకోని తిరిగి ప్రజల్లోకి రావాలని కోరుకుంటూ శనివారం ఖమ్మం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇద్దరు నేతలకు ఒకే రోజా..?అస్వస్థత కావడం గమనర్హం : జావిద్

స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాడు పాదయాత్ర చేస్తుండగా మే 18న అస్వస్తతకు గురైయ్యారు. దీంతో సుమారు మూడు రోజుల పాటు పాదయాత్రకు బ్రేకి ఇచ్చారు. నేడు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తుండగా మే 18న అస్వస్తతకు గురి కావడం బాధాకరమైనప్పటికి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇద్దరు సీఎల్పీ నేతలకు ఒకే తేదిన వడదెబ్బకొటడం, అస్వస్తతకు గురి కావడం యాధృచ్చికమే అయినప్పటికి నాడు వైఎస్ఆర్ పాదయాత్ర పూర్తైయిన తరువాత ఏం జరిగిందో..? తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో కూడా అదే జరగబోతుందని, అది దేవుడే తెల్చి చెప్పాడని అన్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క త్వరగా కోలుకోవాలని దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశామన్నారు.

# జర్నలిస్టులకు ఇచ్చిన మాట నెలబెట్టుకున్నా

వారి దశాబ్దాల కలను నెరవేర్చాలని పట్టుదలతో పనిచేసి 23 ఎకరాలు కేటాయింపజేయడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. దశాబ్ద కాలంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా జర్నలిస్టుల ఇబ్బందులను అతి దగ్గర నుంచి చూశానని వారి రెండు దశాబ్దాల కోరికను నెరవేర్చేందుకు సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్కు, మంత్రులు కేటిఆర్, హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అజయ్ తెలిపారు.ఆదివారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో మంత్రి అజయ్కు కృతజ్ఞతా పూర్వక అభినందన సత్కార సభ జరిగింది. సభకు ముందు అజయ్కు జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. ఇల్లందు క్రాస్ రోడ్డు సమీపం నుంచి కోయ నృత్యాలు, డప్పు బృందాలతో వందలాది మంది జర్నలిస్టులు పూలాభిషేకం చేస్తూ సభా వేదిక వద్దకు తీసుకు వచ్చారు. జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు మంత్రి అజయ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్రాజు తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నగర కమిటీ అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మంలో అనేక దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టులు కనీస స్థలానికి నోచుకోకపోవడం ఇబ్బందిగా భావించానని ఎలాగైనా నివాస స్థలాన్ని ఇప్పించాలని గత సంవత్సర కాలంగా వివిధ రూపాల్లో ప్రయత్నించానన్నారు. బిపిఎల్ కింద నివాస స్థలాలను కేటాయిస్తే కేవలం 70 గజాలు మాత్రమే వస్తుందని అందుకనే దూరదృష్టితో కేసిఆర్ పేరిట సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తొలి దశలో ఐదు ఎకరాలను కేటాయించామని ముఖ్యమంత్రి కేసిఆర్ ఖమ్మం బహిరంగ సభలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు మంత్రులు కేటిఆర్, హరీష్ రావు సహాయ సహకరాలతో ఈనెల 18న కేబినెట్లో 23 ఎకరాల కేటాయింపుకు ఆమోదం లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతాకుమారి, రెవెన్యూ ఇరిగేషన్ ఉన్నతాధికారులు కూడా పూర్తి సహాయ సహకరాలను అందించారని తెలిపారు. కేసిఆర్ తన మంత్రి వర్గంలో తనకు స్థానం కల్పించడం వల్లే ఈ కార్యక్రమాన్ని నెరవేర్చగలిగానని ఆయన తెలిపారు. ఇండ్ల స్థలాల కోసం మూడు దశాబ్దాలుగా టియుడబ్ల్యూజె (ఐజెయు) చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. పలుమార్లు ఐజెయు నాయకులు ఇండ్ల స్థలాల సమస్యను తన దృష్టికి తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. సుడా నిధుల నుంచి రెండు కోట్ల రూపాయలను జర్నలిస్టుల కాలనీకి కేటాయిస్తున్నామని కార్పోరేషన్ నుంచి మౌళిక వసతుల కల్పన జరుగుతుందన్నారు.నిరభ్యంతరంగా జర్నలిస్టులు ఇండ్లు నిర్మించుకోవచ్చునని ఆయన తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని అజయ్కుమార్ కోరారు. ఖమ్మం నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని అనేక అవాంతరాలను అధికమించి అసాధ్యాలు అనుకున్న అనేక పనులను సుసాధ్యం చేశామన్నారు. భవిష్యత్తులో సైతం ఖమ్మం నగరాభివృద్ధిలో ఇదే రీతి కొనసాగుతుందని జర్నలిస్టులకు అన్ని విధాలా ఈ ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా జర్నలిస్టులకు 23 ఎకరాలు కేటాయింపజేయడం అది తన నియోజక వర్గంలో జరగడం అత్యంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఖమ్మం నగర అభివృద్ధికి అన్ని విధాలా జర్నలిస్టు మిత్రులు సహాయ సహకరాలను అందించాలని ఆయన కోరారు.

## అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనుడు అజయ్ : రాంనారాయణ

అసాధ్యాన్ని మంత్రి అజయ్ కుమార్ సుసాధ్యం చేశారని యావత్ జర్నలిస్టు సమాజం ఆయనకు రుణపడి ఉంటుందని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ తెలిపారు. మంత్రి అభినందన సభలో రాంనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోనూ జర్నలిస్టులకు ఈ విధమైన భూకేటాయింపు జరగలేదని తెలంగాణ ఏర్పా తొలిసారి ఖమ్మంజిల్లా జర్నలిస్టులకు దక్కడం వెనక మంత్రి అవిరళ కృషి, నిరంతర శ్రమ దాగి ఉన్నాయన్నా తాము ఆందోళనలు చేశామని గతంలో ఏ ప్రభుత్వం, ఏ మంత్రి కూడా ఈవిధంగా స్పందించ లేదని మాటల చూపుతానని నిరూపించారని రాంనారాయణ తెలిపారు. జర్నలిస్టు వృత్తి ఒడిదొడుకులను ఎదుర్కొంటున్న ప్రస్తుతి.. జర్నలిస్టులకు ఓ భరోసా ఇవ్వడంలో ఆయన ముందు నిలిచారని రాంనారాయణ తెలిపారు. మొదటి నుంచి కూడా ఏదైనా అనుకుంటే సాధించే వరకు విశ్రమించని నాయకునిగా అజయ్కు పేరుందని దానిని మరోసారి నిరూపించుకున్నారన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) మంత్రికి అన్ని వేళల వెన్నంటి నిలుస్తుందని జీవిత కాలం గుర్తుంచుకుంటామని రాంనారాయణ తెలిపారు. ఏనుగు వెంకటేశ్వరరావు అతిథులను వేదికపైకి ఆహ్వానించిన ఈసభలో జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్రాజు. మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా ఛైర్మన్ బచ్చు విజయకుమార్, యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, అక్రిడేషన్ కమిటీ సభ్యులు గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పరిటాల సత్యనారాయణ, యూనియన్ జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, కెమెరామెన్ అసోసియేషన్ నాయకులు అప్పారావు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్, టియుడబ్ల్యూజె ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, యూనియన్ బాధ్యులు, వివిధ పత్రికల ప్రతినిధులు, వందలాది మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

మొదటి పేజీ తరువాయి..

ప్రతి డివిజన్‌లో సి.సి రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపర్చుకొని పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం జరిగిందన్నారు. దీన్ని ప్రజలందరు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంచి వాతావరణంతో ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, మున్సిపల్ కార్పొరేటర్‌లు నాగండ్ల కోటి, స్థానిక ప్రజాప్రతినిధులు రమేష్, తొట్టి కొమరయ్య, జోగుపర్తి ప్రభాకర్, కంచర్ల దయాకర్, తదితరులు ఉన్నారు.

# మెగా జాబ్ మేళాతో నిరుద్యోగులకు చక్కని అవకాశం

మొదటి పేజీ తరువాయి..

ఆదివారం నిర్వహిస్తున్న జాబ్ మేళాల్లో 5వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించనున్నారని అన్నారు. విద్యను పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం సాధ్యాం కాదని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుం దన్నారు. నేడు ఐటి రంగంలో ఖమ్మం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాదించుకుందనారు. నిన్న విదేశాల్లో ఉన్న ఐటి దిగ్గజాలు అయిన ప్రవాస భారతీయుల తో రాష్ట్ర మున్సిపల్, ఐ.టి శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు గారు ఖమ్మం ఐటి హబ్ గూర్చి ప్రస్తావించడం జిల్లాకు గర్వకారణమని మంత్రి అన్నారు. యువత రాణించాలంటే ప్రభుత్వ రంగం, ప్రైవేట్ రంగంతో పాటు వ్యాపారాల్లో సైతం ఆయా అవకాశాలు అంది పుచ్చుకోవాలని కోరారు. ఒకపుడు 53 వేల కోట్ల ఐటి రంగం ఎగుమతులు ఉండగా నేడు 1.50 కోట్ల ఐటి ఎగుమతులకు చేరుకున్నమన్నారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని, మీ భాగస్వామ్యంతోనే రాబోయే తరాలకు ఇలాంటి అనేక జాబ్ మేళాలు అందించాలని కోరారు. ఒకప్పుడు మనం తిండి గింజల కోసం పక్క రాష్ట్రాల మీద ఆధారపడ్డ సందర్భాలు ఉన్నాయని, కానీ నేడు తెలంగాణలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలనలో నేడు మనమే దేశానికి తిండి గింజలు ఎగుమతి చేసి రైస్ బౌల్ ఆఫ్ తెలంగాణ స్థాయికి ఎదిగామని మంత్రి స్పష్టం చేశారు. పోలీస్ శాఖ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం పట్ల అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు. కార్యక్రమంలో ఎస్.బి.ఐ.టి విద్యా సంస్థల చైర్మన్ ఆర్.జె.సి కృష్ణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సుడా చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ట్రైనీ ఐ.పి.ఎస్ అవినాష్, వివిధ కంపెనీల సీ.ఈ.ఓలు, డైరెక్టర్‌లు, హె.చ్ ఆర్ మేనేజర్‌లు, ఉదోగార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి పువ్వాడ..




(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

జున్ 7వ తేదీ నుండి ప్రారంభం కానున్న హజ్ యాత్ర లకు బయలుదేరుతున్న హజి లకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం గొల్లగూడం రోడ్ లోని ఇదారా తాలీముల్ ఇస్లాం మదార్సాలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు షేక్ మక్బూల్ అధ్యక్షతన, ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ పర్యవేక్షణలో జరిగిన శిక్షణ శిబిరంలో మంత్రి పాల్గొని మాట్లాడరు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రికులకు అన్ని రకాల సౌకర్యాలు, భోజనం ఏర్పాటు, ఎయిర్ పోర్ట్ వరకు బస్ సౌకర్యం, ఉచితంగా విడిది ఎర్పటు ఉంటాయి అన్నారు. మమత హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి అన్ని రకాల టెస్టులు చెయ్యటం జరుగుతుందని, ఈనెల 29వ తేదీన చెరువు బజార్ మదార్సా లో మెడికల్ క్యాంపు ఎర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా మదార్సా లో ఓపెన్ జిమ్, డ్రైన్, రూ.10లక్ష రూపాయలు మంజూరు చేస్తామన్నారు అన్నారు. అనంతరం హజ్ యాత్రికులకు శాలువాలతో సత్కరించారు. ముఖ్యవక్త అయిన మౌలానా మజహర్ హజ్ యాత్రికులకు పలు సూచనలు, సలహాలు అందించి, పలు అంశాలను బోధించారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ జలాల్ ఉద్దీన్, మేయర్ పునుకొల్లు నిరజ, సుడా చైర్మన్ విజయకుమార్, తాజ్, ఖమర్, షౌకత్ అలీ, ఖూరీషిద్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# వర్రె మరియదాస్‌కు నివాళి అర్పించిన కేకేడి

### వర్రె మరియదాసు హఠాన్మరణం పార్టీకి తీరని లోటు

(మధిర-విజయం న్యూస్)

ఇటీవల హఠాన్మరణపాలైన వైయస్సార్ టిపి మధిర నియోజకవర్గ అధికార ప్రతినిధి వర్రె మరియదాసు జ్ఞాపకార్థ కుడికకు హాజరైన వైయస్సార్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ దోంతమాల కిషోర్ కుమార్ ఘన నివాళు లర్పించారు. మరియదాసు అకాల మరణం పార్టీకి తీరని లోటు.వారి మరణ వార్త నన్ను ఎంతగానో బాధించింది.మంచి మనసు, నిబద్ధత క్రమశిక్షణ కలిగిన నాయకుడని కొనియాడారు చిత్రపటానికి పూలమాలు వేసి అశ్రునివాళి అర్పించారు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరియదాస్ కుటుంబానికి అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మధిర నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ బోనకల్ మండల అధ్యక్షులు ఇరుగు జ్ఞానేశ్ చింతకాని మండల ఉపాధ్యక్షులు కాసిమాల శ్రీనివాసరావు సంపత్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేస్తాం



- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- శాస్త్ర సాంకేతిక టెక్నాలజీ రంగాన్ని దేశానికి పరిచయం చేసిన యోధుడు
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... ఇందిరాగాంధీ హత్య అనంతరం దేశం విచ్ఛిన్నకర పరిస్థితులు ఎదుర్కోవాల్సి రావడంతో ఎంతోమందిని మేధావులు రాజీవ్ గాంధీతో మంతనాలు జరిపి ఆయన్ను పార్టీకి దేశానికి నాయకత్వం వహించవలసిందిగా కోరడంతో ఆయన రాజకీయా రంగ ప్రవేశం చేశారని తెలిపారు. విజన్ 2020 పేరుతో అత్యాధునిక శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశాన్ని ప్రపంచంలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. అంతే కాకుండా గ్రామ సీమలే దేశానికి స్వర్గసీమలుగా భావించి గ్రామాల అభివృద్ధికి 7374 రాజ్యాంగ సవరణలు చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేశారని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో యువతే సరైన నాయకులను ఎన్నుకోవాలని వయోజన ఓటు హక్కును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల కు మార్చారని తెలిపారు. దేశం కోసం తన తల్లి ప్రాణాలు అర్పించిన లెక్కచేయకుండా ప్రజల కోసం దేశ క్షేమం కోసం పార్టీ పగ్గాలు చేతపట్టి ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు అండదండగా నిలిచారని కొనియాడారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ గారు మాట్లాడుతూ.... రాజీవ్ గాంధీ ఆ నాడు వేసిన పునాదులే నేటి యువత దేశ విదేశాలలో టెక్నాలజీ రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేని అని ప్రతి ఒక్కరి మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయన తనయుడు రాహుల్ గాంధీని ప్రధాని పీఠం ఎక్కించేంతవరకు ప్రతి ఒక్కరూ పోరాడాలని అదే రాజీవ్ గాంధీ కి నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం గాంధీ నగరం లోని రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసినారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు,లకావత్ సైదులు నాయక్, వైరా ఎల్ డీఎం కో ఆర్డినేటర్ మద్దినేని రమేష్, రఘునాథపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా బాలాజీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,నగర సేవాదళ్ అధ్యక్షులు గౌస్, కొట్టెముక్కల నాగేశ్వరావు, గడ్డం వెంకటయ్య, అవేజ్, హనుమంతరావు, మహమూద్, ముజాహిద్, బండి నాగేశ్వర్రావు, నాగటి చంద్రం, యస్ కె బాబు, మోహన్ తదితరనాయకులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి మండల పార్టీ ఘన నివాళి

తల్లాడ మే21 (విజయం న్యూస్)

తల్లాడ మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు ఎఐసిసి నెంబర్ సంబాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు తల్లాడ నుండి కొత్తగూడెం రోడ్లో గల మాజీ ప్రధానమంత్రి అయిన స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద 32వ వర్ధంతి తల్లాడ మండలం కాంగ్రెస్ అధ్యక్షులైన కాపా సుధాకర్ అధ్యక్షతన పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, జిల్లా ఎస్ఎస్ఎల్ కన్వీనర్ బలవంతపు రవీంద్ర పట్టణ అధ్యక్షులు నాగిరెడ్డి, మండల ఎస్సీ సెల్ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, ఎస్టి సెల్ అధ్యక్షులు అంజయ్య,కోసూరు వెంకటేశ్వర్లు,గొల్లగూడెం మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు ,భూషణం ఎక్కిరల్ శీను,షేక్ జమాల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భట్టి పాదయాత్రతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

### కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అధికారం తథ్యం

### అప్పుడు వైఎస్.. నేడు భట్టి మే 18న అస్వస్థత గురవ్వడం యాధృచ్ఛికమే

### ప్రజల కష్టాలను వైఎస్ లానే భట్టి కూడా నేరుగా తెలుసుకుంటున్నారు

### రుక్కంపల్లిలో భట్టి విక్రమార్కను పరామర్శించిన మాజీ ఎంపీ కేవీపీ రామచంద్ర రావు




**(రుక్కంపల్లి (నవాబ్ పేట), మే 20(విజయంన్యూస్) :**
సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చెర్ల నియోజకవర్గం నవాబ్ పేట మండలం రుక్కంపల్లి వద్ద అస్వస్థతతో విశ్రాంతి తీసుకుంటున్న జననాయకుడు భట్టి విక్రమార్కను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 2003లో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన పవిత్రమైన పాదయాత్ర తరహాలోనే తెలంగాణలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నేడు పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహిస్తున్నారని చెప్పారు. భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకుని కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తుందన్నారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో కేసీఆర్ రాక్షస పాలన, ప్రజా వ్యతిరేక పాలన గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు విడమర్చి చెప్పడంతో పాటు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంశాలను భట్టి విక్రమార్క ప్రజలకు పాదయాత్రలో వివరిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల ఆత్మహత్యలకు గల కారణాలను పాదయాత్రలో తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం ఉచిత కరెంటుపై చేసి రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకువచ్చిన తరహాలోనే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తన పాదయాత్రలో పోడు భూములు, ధరణి సమస్యలతో ఎదుర్కొంటున్న రైతుల ఇబ్బందులను నేరుగా తెలుసుకోవడంతో పాటు ఆ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో కూడా గట్టిగా చెబుతున్నారని అన్నారు. అనేక రకాల సమస్యలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని పరిష్కారిస్తామన్న భరోసా ప్రజల్లో కల్పిస్తున్నాడని చెప్పారు. అభిమాన నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన పాదయాత్రలో ప్రత్యక్షంగా పాల్గొన్న భట్టి విక్రమార్క అనేక అనుభవాలను నేర్చుకున్నారని, తాను చేపట్టిన పాదయాత్రకు అవి ఉపయోగపడుతున్నాయని భావిస్తున్నానని అన్నారు. సరిగ్గా రెండు దశాబ్దాల కిందట ఇదే మే 18న డాక్టర్ వైఎస్సార్ చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రలో వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురయ్యారు. ఇప్పుడు కూడా భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో అదే రోజు వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురయ్యారని గుర్తు చే20 సంవత్సరాల క్రితం వైయస్సార్ పాదయాత్ర చేసిన సమయంలో అస్వస్థతకు గురైన రోజునే భట్టి విక్రమార్క స్వల్ప ఆస్వస్థత చెందడం యాధృచ్ఛికంగా జరిగిందన్నారు. ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే ఆశీస్సులు, కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ తోడ్పాటు, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సహకారం, కాంగ్రెస్ పార్టీ అండదండలతోటి నిర్వహిస్తున్న భట్టి విక్రమార్క పాదయాత్ర విజయవంతం కావడమే కాకుండా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తుందని ఆశించారు

# వైభవంగా కంఠమహేశ్వరుడి ఆలయం ప్రారంభం

**- జీళ్ళచెరువు, చేగొమ్మలో ఘనంగా కాటమయ్య వేడుకలు**

**- హాజరైన ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి, నాయకులు**

**- బోనాల జాతరకు తరలిన మహిళలు**





**(కూసుమంచి-విజయం న్యూస్)**
కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు, చేగొమ్మ గ్రామాల్లో శ్రీ కంఠమహేశ్వరుడి నూతన అలయాలను గౌడసంఘం ఆధ్వర్యంలో వైబోపేతంగా అవిష్కరించారు. జీళ్ళచెరువు గ్రామానికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చేతుల మీదగా ఆలయాన్ని ప్రారంభించగా, చేగొమ్మ గ్రామంలో సీనియర్ వైద్యులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస్ ఆలయాన్ని ప్రారంభించారు. అనంతరం రెండు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహలను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఆలయం వద్దకు వచ్చిన ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన విగ్రహాలను ప్రారంభించి, ఆ తరువాత కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు కంఠమహేశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇదిలా ఉండగా శనివారం బోనాల జాతర జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళలు బోనాలతో భారీగా తరలివచ్చి కంఠమహేశ్వరుడికి బోనాలను చెల్లించారు. రాత్రి అంతా జాగారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు, పెద్ద గౌడ్ లు తదితరలు హాజరైయ్యారు.




# పార్టీ బలోపేతానికి పల్లెనిద్ర ఒక ఆయుధం: గల్లా

### బిజెపి పల్లెనిద్ర పోస్టర్ లోగో ఆవిష్కరణ

### గ్రామీణ ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లెనిద్ర ఒక వేదిక: నెల్లూరి

**తల్లాడ మే 21 (విజయం న్యూస్)**
గ్రామాల్లో ప్రజలు భరిస్తున్న సమస్యలను, పడుతున్న గోసలను వెలిగెత్తి చూపడానికి, వారికి భరోసా కల్పించడానికి గిరిజన మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ బిజెపి నాయకులు బీపీ నాయక్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిజెపి పల్లెనిద్ర లోగోను, వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు లోగో ఆవిష్కరించి ఆశీస్సులను అభినందనలు అందజేశారు, అంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయడానికి పల్లెనిద్ర ఒక ఆయుధమని, గ్రామీణ ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లెనిద్ర కార్యక్రమం ఒక వేదిక కాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, టౌన్ ప్రధాన కార్యదర్శి ఢీకొండ శ్యాం, వైరా టౌన్ ప్రధాన కార్యదర్శి పాపగంటి నరేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఏన్కూరులో రాష్ట్ర విత్తన టాస్క్ ఫోర్స్ తనిఖీ

### నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**ఏన్కూరు మే 21 ( విజయం న్యూస్)**
రాష్ట్ర విత్తన టాస్క్ ఫోర్స్ బృందం ఆదివారం మండలంలోని తిమ్మారావుపేట ఏన్కూరు నందు విత్తన షాపులను తనిఖీ చేశారు. విత్తన లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్వాయిస్ పి.సి. మరియు జి ఓ టి లను పరిశీలించినారు. ఈ సందర్భంగా రాష్ట్ర విత్తన టాస్క్ ఫోర్స్ అధికారి ఆర్ శివానంద్ మాట్లాడుతూ..ఇతర రాష్ట్రాల నుంచి అనుమతి లేని %ఎ.ు% పత్తి విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దని తెలిపారు.స్థానిక ఆదికృత డీలర్ల వద్ద మాత్రమే తమకు కావాల్సిన పత్తి, మిర్చి విత్తనాలను కొనుగోలు చేసి రసీదును,విత్తన ప్యాకెట్లను పంట కాలం పూర్తి అయ్యేంతవరకు భద్రపరుచుకోవాలి అని తెలిపారు. అనుమతి లేని వ్యాపారస్తులు లేదా వ్యక్తుల సమాచారాన్ని స్థానిక ఎస్సై లేదా వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు. అక్రమ వ్యాపారం చేసే వ్యక్తులపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని తెలిపారు. ఈ టాస్క్ ఫోర్స్ బృందంలో టీ. వెంకటేశ్వరరావు ఏసీపీ టీ. వేణు మాధవ్ యస్ సి ఓ కె. శ్రీనివాస చారి ఏఎస్ఐ కె రాజు ఏవో(టీ)జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఖమ్మం ఏవో నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.